TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440



మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 54 | 16- 5 - 2024 గురువారం | పేజీలు : 6 | వెల.4/-

# కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు రాష్ట్రవ్యాప్త నిరసన

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు.!

తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా.. రేపు, (గురువారం.,16.05.24) రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు.పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి.. ఇప్పుడు సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం, దగా చేయడమేనని కేసీఆర్ దుయ్యబట్టారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను ఈ సందర్భంగా అధినేత కేసీఆర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎట్లా ప్రకటిస్తది.?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందన్నారు





# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు షాక్..

- జూన్ నాలుగున దిమ్మతిరుగుడు ఖాయం

- బండి సంజయ్

కరీంనగర్

ముస్లింలంతా ఏకమై బండి సంజయ్ ని ఓడించాలని కేసీఆర్ పిలుపునిస్తే హిందువులంతా ఏకమై బండి సంజయ్ ని గెలిపించబోతున్నారని అన్నారు బిజెపి అభ్యర్థి

మిగతా 2లో



# కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు షాకే..

- జూన్ నాలుగున దిమ్మతిరుగుడు ఖాయం
- బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

బండి. హిందువులు ఏకమైతే ఎలాంటి ఫలితాలు వస్తాయో జూన్ 4వ తేదీన కరీంనగర్ పార్లమెట్ నియోజకవర్గం పరిధిలో చూపించబోతున్నారన్నారు. ఈ మేరకు ఆయన ట్విట్ చేశారు.. జూన్ 4న రాబోయే ఫలితాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కు చెంపపెట్టు తప్పదని అన్నారు. కేసీఆర్ లాంటి వ్యక్తుల కుటిల పన్నాగాలకు హిందువులంతా ఐక్యత చూపించారన్నారన్నారు. ఆ షాక్ ను చూసి కేసీఆర్ తట్టుకునేందుకు పక్కన సిద్దంగా డాక్టర్లను పెట్టుకోవాలన్నారు. కేసీఆర్ వందేళ్లు బతకాలని కోరుకునే వ్యక్తులం తామని.. ఇకనైనా ఓ వర్గానికి కొమ్ము కాస్తూ హిందువులను రాచిరంపాన పెట్టవద్దన్నారు.

తన గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజలు పని చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ ఏర్పడాలనే సంకల్పంతో అలుపెరుగని కృషి చేసిన బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రాహుల్ జీ..

## ప్రేమ పంచడం అంటే ఇదేనా

- అచ్చంపేటలో బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ దాడులు
- దీనిపై ట్విట్టర్‌లో స్పందించిన కేటీఆర్
- వారు దాడి చేస్తుంటే పోలీసుల ప్రేక్షక పాత్ర
- దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ట్వీట్
- న్యాయం కోసం మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని వార్నింగ్

'రాహుల్ గాంధీ గారూ! మీరు చెప్పే ప్రేమను పంచడం అంటే ఇదేనా?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. అచ్చంపేటలో బుధవారం బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడ్డారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్ నేతలపై దాడి చేస్తున్న ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన షేర్ చేశారు. 'నిన్న అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ గూండాల దాడిలో స్థానిక పోలీసుల ప్రేక్షక పాత్ర చూడండి' అంటూ ఆరెస్పీ తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ ఓ ట్వీట్ చేశారు. దీనిని కేటీఆర్ రీట్వీట్ చేశారు.

### రాహుల్ గాంధీకి వీడియో ట్వీట్..

'మీరు చెప్పే 'ప్రేమను పెంచడం' అంటే ఇదేనా రాహుల్ జీ' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రశ్నించారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో కేటీఆర్ ఒక పోస్ట్ పెట్టారు. కాంగ్రెస్ నేతలు అధికార దుర్వినియోగంతో ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఈ దాడులు, దుర్భాషల్లో పోలీసులు కూడా భాగస్వాములు కావడం సిగ్గుచేటని కేటీఆర్ మండిపడ్డారు. దాడికి పాల్పడిన గూండాలపై, ప్రేక్షక పాత్ర వహించిన పోలీసులపై చర్యలు తీసుకోకపోతే తాము మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామంటూ తెలంగాణ డీజీపీ ని టాగ్ చేశారు. తాము కచ్చితంగా న్యాయాన్ని గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

# బోల్ గార్డ్‌కు గ్రీన్ సిగ్నల్

## విత్తనాలు రెడీ చేయండి



- ఈ ఏడాది 60.53 లక్షల ఎకరాల్లో పత్తిసాగు
- అందుకు అనుగుణంగా విత్తనాలు రెడీ
- పత్తి విత్తనం ప్యాకెట్ ధర ₹ 864
- అంతకంటే ఎక్కువ అమ్మితే డీలర్లపై చర్యలు
- వ్యయసాయ శాఖాధికారుల సమీక్షలో మంత్రి తుమ్మల

ఖరీఫ్ 2024లో తెలంగాణలో దాదాపు 60.53 లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేయగా, దానికి సరిపడా విత్తనాలను మే చివరి నాటికి అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. 2021లో 60.53 లక్షలు ఉన్న పత్తి విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ 2023లో 45.17 లక్షలకు వచ్చిందనీ, అయినా.. ప్రపంచ మార్కెట్లో పత్తికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణం పెరిగే అవకాశముందన్నారు.. దీనికి తగ్గట్టుగానే బోల్ గార్డ్ 11 రకం విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారుల జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గతేడాది 90 లక్షల ప్యాకెట్లు అమ్ముడుపోగా, ఈసారి 120 లక్షల ప్యాకెట్లను మార్కెట్లో అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. ఇప్పటికే రెండు దఫాలు సంబంధిత అధికారులు, విత్తన కంపెనీలతో సమావేశం జరిపి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు.

### అలర్ట్‌గా ఉండాలి.. అలసత్వం వద్దు

కేంద్రప్రభుత్వం ఈసారి బోల్ గార్డ్ 11 రకం పత్తి విత్తన ప్యాకెట్ గరిష్ట ధరను ₹ 864గా నిర్ణయించిదని, ఏ ఒక్క డీలరైనా, అంతకంటే ఎక్కువధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అదేవిధంగా విత్తన సరఫరాలో ఇబ్బందులు సృష్టిస్తే ఎవరినీ ఉపేక్షించబోమన్నారు. రైతుల ప్రయోజనాలకు భంగం కల్గించే ఏ చర్యను ప్రభుత్వం సహించబోదన్నారు. విధుల పట్ల అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేసుకొని, ఎప్పటికప్పుడు అమ్మకాలను పర్యవేక్షిస్తూ నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ ట్రయల్ రన్ సక్సెస్

- త్వరలో విద్యుత్ ఉత్పత్తికి మార్గం సుగమం
- 50వేల కోట్లతో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం
- తుదిదశకు చేరుకున్న నిర్మాణ పనులు
- త్వరలో గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్న అధికారులు

భువనగిరి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో చారిత్రక ఘటం ప్రారంభమైంది. పవర్ ప్లాంట్ లో అధికారులు నేడు ట్రయల్ రన్ నిర్వహించారు. చివరి దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో రెండు యూనిట్లలో ఫేజ్ 1 కింద టీఎస్ జెన్కో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేసింది. త్వరలో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్ కు అనుసంధానం చేయనున్నారు.

ఈ ఏడాది డిసెంబర్ లోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఇందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయును విడుదల చేశారు. ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేసినట్లు జెన్కో అధికారులు చెబుతున్నారు. ఈ ట్రయల్ రన్ లో టీఎస్ జెన్కో సిఎండి రిజ్వీ పాల్గొన్నారు.ఇది ఇలా ఉంటే, నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. ఒక్కో యూనిట్ లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువు కన్నా రెండేళ్లు ఎక్కువ కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది.

### రెండోదశ నిర్మాణానికి అనుమతులు..

యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటి)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. దీంతో ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనలను కేంద్రానికి పంపారు. వీటిని పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది.

### యుద్ధ ప్రాతిపదికన పనులు..

దీంతో పవర్ ప్లాంట్ పనులను జన్ కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి తరలించేందుకు 22 కిలోమీటర్ల మేర చేపట్టిన పైపు లైన్ పనులు, రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గును దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి.

# 81.86 శాతం

## ఏపీలో పోలింగ్



- 36 గంటల తర్వాత లెక్కలు విడుదల
- ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో 87.09 శాతం
- విశాఖలో అత్యల్పంగా 68.63 శాతం
- దర్శిలో ఏకంగా 90.91 శాతం పోలింగ్
- తిరుపతిలో కేవలం 63.32 శాతానికే పరిమితం
- వివరాలు వెల్లడించిన ఏపీ సీఈవో ముఖేష్‌కుమార్ మీనా

ఏపీ వ్యాప్తంగా 81.86శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేశ్‌కుమార్ మీనా చెప్పారు. పోలింగ్ ముగిసిన 36 గంటల తర్వాత బుధవారం ఓటింగ్ పర్సెంటేజీ వివరాలను మీడియాకు తెలిపారు. పోలైన ఓట్లలో ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1.20 శాతం మేర నమోదైనట్లు వెల్లడించారు.

### ఈవీఎంలన్నీ సేఫ్..

రాష్ట్రంలోని 3500 కేంద్రాల్లో సాయంత్రం 6 గంటలు దాటాక కూడా పోలింగ్ కొనసాగిందని మీనా చెప్పారు. ఆఖరి పోలింగ్ కేంద్రంలో రాత్రి 2 గంటలకు ముగిసిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలన్నీ 350 స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచామన్నారు. కొన్నిచోట్ల వర్షం వల్ల పోలింగ్ ఆలస్యమైందని చెప్పారు. అబ్జర్వర్లంతా పరిశీలన చేశారని.. రీపోలింగ్‌పై ఏమీ చెప్పలేదని సీఈవో వివరించారు.

### గతంతో పోలిస్తే పెరిగిన పోలింగ్ శాతం..

గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగిందని మీనా తెలిపారు. 2014లో 78.41 శాతం, 2019లో 79.77 శాతం నమోదైందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91 శాతం, అత్యల్పంగా తిరుపతిలో 63.32 శాతం నమోదైనట్లు వివరించారు. లోక్‌సభ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06 శాతం, అత్యల్పంగా విశాఖ లోక్‌సభలో 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో చెప్పారు. జిల్లాల వారీగా అత్యధికంగా ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో 87.09 పోలింగ్ శాతం నమోదైనట్లు తెలిపారు. అత్యల్పంగా విశాఖ జిల్లాలో 68.63 శాతం ఓట్లు పోలైనట్లు వెల్లడించారు.

# 66.30 శాతం

## తెలంగాణలో పోలింగ్

- భువనగిరిలో 76.78 శాతం
- హైదరాబాద్‌లో అత్యల్పం 48.48 శాతం
- ఓటుహక్కు వినియోగించుకున్న 2,20,24,806మంది



తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ 66.3శాతంగా నమోదైంది. పోలింగ్ శాతాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వెల్లడించారు. తొలుత పోలింగ్ రోజున ట్రెండ్స్‌ను అంచనా వేసిన ఈసీ.. 70 శాతం దాటనుందని అనుకుంది. కానీ, సమయం పొడిగించిన నేపథ్యంలో 6 గంటల తర్వాత పెద్దగా ఓట్లు పోల్ కాలేదు. దీంతో తుది పోలింగ్ శాతం 66.3శాతానికి పరిమితమైంది. అయితే 2019లోక్‌సభ ఎన్నికల్లో నమోదైన 62.77శాతాన్ని అధిగమించడం విశేషం.

### హైదరాబాద్‌లో అత్యల్పం

17లోక్‌సభ నియోజకవర్గాలలో 3,32,16,348మంది ఓటర్లకుగానూ 2,20,24,806మంది ఓటర్లు ఓటేశారు. ఇది మొత్తంగా 66.3శాతానికి చేరుకుంది. 2,18,14,035 మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేరుగా ఓటేయగా, 2,10,771మంది పోస్టల్ బ్యాలెట్, హోంఓటింగ్ విధానంలో పోలింగ్‌లో పాల్గొన్నారు. అత్యధికంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 76.78శాతం పోలింగ్ జరగ్గా, హైదరాబాద్‌లో 48.48శాతం అత్యల్ప ఓటింగ్ నమోదైంది.

### నియోజకవర్గాల వారీగా

ఆదిలాబాద్ 74.03 , భువనగిరి 76.78, చేవెళ్ల 56.50 , హైదరాబాద్ 48.48, కరీంనగర్ 72.54, ఖమ్మం 76.09, మహబూబాబాద్ 71.85. మహబూబ్‌నగర్ 72.43, మల్కాజ్‌గిరి 50.78, మెదక్ 75.09 .నాగర్‌కర్నూలు 69.46 ,నల్గొండ 74.02 , నిజామాబాద్ 71.92, పెద్దపల్లి 67.87, సికింద్రాబాద్ 49.04, వరంగల్ 68.86, జహీరాబాద్ 74.63

# జనగామ జిల్లాలో పెరిగిన పోలింగ్ శాతం

**- 74.96 సగటు పోలింగ్ శాతం నమోదు**

**- 2019 లోక్ సభ ఎన్నికలతో పోలిస్తే 6.6 పోలింగ్ శాతం అధికం**

**- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలో గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం అధికంగా పెరిగిందని జిల్లాలో 74.96 సగటు పోలింగ్ శాతం నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్లి తెలిపారు.2019 లోక్ సభ ఎన్నికలతో పోలిస్తే ఈసారి 6.6 శాతం అత్యధికంగా పోలింగ్ నమోదు కావడం విశేషమని,2019లో జిల్లా సగటు పోలింగ్ శాతం 68.26 కాగా,ఈసారి 74.96 శాతం మంది ఓటును వినియోగించుకున్నారని పేర్కొన్నారు.జిల్లాలో నియోజకవర్గాల వారీగా చూస్తే జనగామ అసెంబ్లీ సెగ్మెంట్ లో 74.68 శాతం,ఘనపూర్ (స్టేషన్) లో 78.77 శాతం,పాలకుర్తిలో 71.43 శాతంగా పోలింగ్ నమోదైంది.2019లో జనగామలో 68.26, ఘనపూర్ (స్టేషన్) లో 70.42, పాలకుర్తిలో 66.11 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు.జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచడం కోసం విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి,ప్రతి చోటా ప్రజలకు ఓటు ప్రాముఖ్యతను వివరించి,వారు ఓటు హక్కును వినియోగించుకునేలా ఎంతగానో కృషి చేయడం జరిగిందని,ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చేందుకు గాను గ్రామగ్రామాన కళాకారులచే ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అలాగే రద్దీ ప్రాంతాల్లో విద్యార్థులచే ఫ్లాష్ మాబ్ లు,మానవహారాలు,ర్యాలీలు నిర్వహించి,ఓటు గొప్పతనాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు విలువ గురించి దివ్యాంగులకు సైన్ లాంగ్వేజ్ లో అవగాహన కల్పించామని, 85ం



వయోవృద్ధులకు,ట్రాన్స్ జెండర్ లకు ఓటు హక్కు మన ఆయుధమనే నినాదాన్ని చేరవేశామన్నారు. అన్ని విధాలుగా ఓటు హక్కు బాధ్యతను సక్రమంగా,తప్పనిసరిగా ఉపయోగించాలనే భావన ప్రజల్లో కలిగించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలో అత్యధిక ఓటరు నమోదుకు ఎంతో కృషి చేశామన్నారు.ఓటింగ్ శాతం పెంచడంలో సహకరించిన ప్రజలకు, యువతకు,అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కృతజ్ఞతలు తెలిపారు.



## జనగామ కలం గళం యూట్యూబ్ ప్రోగ్రామ్ రికార్డింగ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ(మే 15):

సిసిసి జనగామ (కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ) అధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్లో బుధవారం జనగామ కలం గళం కవుల కళాకారుల సందడే సందడి యూట్యూబ్ రికార్డింగ్ కార్యక్రమం నిర్వహించారు.కవులు కళాకారుల ఐక్యవేదిక సహకారంతో

సుమారు 20 మంది కవులు కళాకారులు ఒకే వేదికను పంచుకున్నారు.సామాజిక రుగ్మతలపై అస్త్రాలను సందిస్తూ కలం గళం విప్పారు.కలం గళం రెండు టీమ్ లుగా ఎర్పాటు చేశారు.కలం టీమ్ కు పెట్లోజు సోమేశ్వరాచారి,గళం టీమ్ కు అయిలా సొమనర్సింహచారి వ్యాఖ్యతలుగా వ్యవహరించి కొనసాగించారు.ఈ కార్యక్రమాన్ని జి.కృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈకార్యక్రమంలో డిఒపి నేనావత్ దశరథ్ నాయక్ లక్ష్మి ప్రసన్న డిజిటల్ స్టూడియో, జనగామ,కవులు,కళాకారులు లగిశెట్టి ప్రభాకర్,టి.రామచంద్రం, మల్యాల జనార్ధన్ చారి,గొలుసుల ఎల్లయ్య,అంబాల శివనాద్ గౌడ్, కోడం కుమారస్వామి,బుదారపు లావణ్య,జనగామ గానకోకిల వసంత,రేణుకుంట్ల మురళి, చిలుమోజు సాయికిరణ్,కొట్టే శ్రీలత, బహుజన నిరోషా,కె.జగదీశ్వరి, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్,గడ్డం మనోజ్ కుమార్,రంగరాజు ప్రసాద్,రాగల్ల డప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు.జనగామ కేంద్రంగా ప్రారంబించిన సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ ను ప్రతి ఒక్కరూ సబ్స్క్రైబ్ చేసుకుని కార్యక్రమాలను ఆదరించాలని టీమ్ విజ్ఞప్తి చేసింది.

# ప్రభుత్వ ప్రజాధనాన్ని కాపాడడమే ఎన్ హెచ్ఆర్.సి ముఖ్య ఉద్దేశ్యం



ములుగు జిల్లా కమిటీ కార్యాలయం ను ప్రారంభిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య

**- ఎన్ హెచ్ఆర్.సి ములుగు జిల్లా కమిటీ కార్యాలయం ఏర్పాటు**

**- ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**- పెద్ద ఎత్తున హాజరైన పది మండలాల సభ్యులు**

మన సాక్షి గొంతుక/ములుగు టౌన్:

జిల్లా కేంద్రంలో బండారుపల్లి రోడ్డులోని గిరిజన భవన్ సమీపాన జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి)కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య బుధవారం ప్రారంభించారు.జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు జిల్లాలోని 10 మండల కమిటీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా



ఉండేందుకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్సి) పని చేస్తుందని స్పష్టం చేశారు.అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించడం,ప్రభుత్వ ప్రజాధనాన్ని కాపాడడమే మా సంస్థ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.సామాన్య నిరుపేద కుటుంబంలో పుట్టిన నన్ను ఎంతగానో ఆశీర్వదిస్తూ తన ములుగు జిల్లా ప్రజల దీవెనలతో నేడు తన నాయకత్వంలోని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పలు రాష్ట్ర కమిటీలతో పాటు 33 జిల్లాల కమిటీలను విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు.అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం త్వరలో కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు.చట్టసభలలో మేధావులకు స్థానం కల్పించాలని కోరుతూ తమ సంస్థ బలపరిచిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పూజారి సత్యనారాయణ ని రాజకీయాలకు అతీతంగా మేధావి వర్గం,విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలని,ములుగు జిల్లా నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి పూజరి సత్యనారాయణ గెలుపు కోసం ప్రతి ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు,విద్యావంతులు మేధావి వర్గం వీరసైనికులుగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఈసీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, కుంట ఏడుకొండలు,జి.సంజీవ, వేణురెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కృష్ణ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు గాదే శ్రీనివాసచారి, బొచ్చు రాజేందర్,జిల్లా ఎన్నికల కన్వీనర్ కొడిపాక రవి,మండల కమిటీ అధ్యక్షులు తాళ్లూరి మధుకర్,ఆలం శ్రీను,గోపు స్వరాజ్యలక్ష్మి,గోగు కవిరాజు,కంచు కుమారస్వామి,సంగ శివయ్య, పద్మ,గంగయ్య,సోషల్ మీడియా కత్తుల రమేష్,ఓరుగంటి కుమారస్వామి,ములుగుటౌన్ ప్రధాన కార్యదర్శి బలుగురు జనార్ధన్,పది మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు,మండల కమిటీల సభ్యులు,గ్రామ కమిటీల కన్వీనర్లు, ఉపాధ్యాయ,ఐక్య ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎమ్మెల్సీ అభ్యర్థి పూజరి సత్యనారాయణ గెలుపు కోసం కృషి చేస్తామని ప్రకటించారు.

## ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఈనెల 27వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఎన్నికలు జరుగనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.జనగామ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు గ్రాడ్యుయేట్లు 23419 మంది ఉన్నట్లు తెలియజేశారు.ఓటు హక్కు వినియోగించుకునేందుకు 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జనగామ జిల్లాలో జనగామ,స్టేషన్ఘన్పూర్ డివిజన్లు ఉండగా అందులో జనగామ డివిజన్లో 9341పురుష ఓటర్లు,5544 మహిళలు ఇతరులు ఒక్కరు ఉన్నట్లు మొత్తంగా 14 886 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.అలాగే స్టేషన్ ఘన్పూర్ డివిజన్లో 5574 పురుష ఓటర్లు,మహిళలు 2959 ఉన్నట్లు మొత్తంగా 8533 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.పురుష ఓటర్లు 14915,మహిళా ఓటర్లు 8503 ఇతరులు ఒకటి నమోదవ్వగా మొత్తంగా 23,419 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు.85 సంవత్సరంలు దాటిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలియజేశారు.అదేవిధంగా దివ్యాంగులు 506 పురుషులు ఉండగా 219 మహిళలు మొత్తంగా 725 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఓటు వివరాలు తెలుసుకునేందుకు %ఎవశేంవతీఎర్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీజ.ఱఅ/మీాజబింఋతీఎష్ట్ర/ంఋతీఎష్ట్ర.ఖం జూఇ% లింకును ఓపెన్ చేసి పోలింగ్ కేంద్ర వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.



## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేవైఎం యువ నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్

రాజేంద్ర నగర్ /మే 15/మన సాక్షి గొంతుక

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ లోని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ ఆహ్వానం మేరకు గృహమునకు హర్యానా గవర్నర్ బండా దత్తాత్రేయ బుధవారం ఉదయం రవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మర్యాదపూర్వగా కలిసిన బీజేవైఎం యువ నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి శాలువతో సత్కరించడం జరిగినది. హర్యానా గవర్నర్ ను కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, కృష్ణ, శీలం రవి,తీగల రమేష్, సేవెళ్ళ, విశ్వనాధం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా...





మన సాక్షి గొంతుక ఓదెల :

ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఒక విద్యార్థి సరదాగా మిత్రులతో కలిసి ఈత నేర్చుకుందామని వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్నాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జీలకుంట గ్రామానికి చెందిన దొడ్డిపల్లి కుమార్ రేణుకా దంపతుల పెద్ద కుమారుడు అరవింద్ ఓదెల మండలంలోని స్థానిక కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వేసవి సెలవుల కారణంగా మిత్రులతో కలిసి ఈత నేర్చుకుందామని గ్రామంలోని ఒక వ్యవసాయ బావిలో దిగి ప్రమాదవశాత్తు మునిగి మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమ కుమారుడు బాగా చదువుకొని తమకు అంది వస్తాడని భావిస్తే అర్ధాంతరంగా ఇలా జరిగిందేమిటని అరవింద్ తల్లిదండ్రులు కంటతడి పెట్టుకున్నారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు రోదించిన తీరు స్థానికులను కలిచివేసింది. ఊరు మొత్తం నిరుపేద కుటుంబానికి జరిగిన తీవ్ర నష్టం పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం ఈ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి ఏదైనా సాయం ప్రకటించాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

### 50 కిలోల బియ్యం, వంటనూనె అందజేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి, తరిగొప్పుల

మండల మండలంలోని అక్కరాజు పల్లి గ్రామానికి చెందిన బొంత లచ్చవ్వ ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు అంకం రాజు ఆధ్వర్యంలో బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, వంట నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అక్తర్, జొన్నగొని రాజు, తరుణ్ సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొన్న కారు...

## కారు ప్రమాదంలో ఎంపిటిసి కి గాయాలు





మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం


కూతురు చదువులో భాగంగా పోటీ పరీక్ష రాయించడానికి హైదరాబాదుకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కారు చెట్టును ఢీకొనడంతో బచ్చన్నపేట మండల ఎంపి టిసిల ఫోరం మండల అధ్యక్షుడు దూడలకనకయ్య గౌడ్ కు, కారు ప్రమాదంలో గాయాలు అయ్యాయి. జగదేవపూర్, వరదరాజపురం వద్ద బచ్చన్నపేట మండలం ఇటికాలపల్లి ఎంపిటిసిల పోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ కారుప్రమాదంలోతీవ్రమైన గాయాలు కాగా ఒంటిమామిడి వద్ద ఉన్నఆర్వీఎం ఆ సుపత్రికి తరలించి చికిత్సనిర్వహిస్తున్నట్లుకుటుంబసభ్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పలువురు గ్రామస్తులు, నాయకులు చికిత్స పొందుతున్న ఆసుపత్రికిచేరుకొని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని గ్రామస్తులు కోరుకున్నారు.

### తెరుచుకున్న ఎయిర్ బెలూన్స్ తప్పిన ప్రమాదం

కారు చెట్టును ఢీ కొట్టిన వెంటనే కారులో ఎయిర్ బెలూన్స్ , తెరుచుకోవడంతో ప్రమాదం తప్పింది. వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారని వారు తెలియజేశారు. మూడు, నాలుగు రోజులలో కోలుకుంటారని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దే..

### బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఏ, ఎన్నికలు అయిన అందులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో సుమారు 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన పథకాలు ఇంటింటికి అమలు అయ్యాయని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉండి కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్స్ కాంగ్రెస్ పార్టీకి, ఓటు వేసి పట్టం కట్టనున్నారని అన్నారు .ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పోటీ చేస్తుండగా విద్యావంతులు వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## రైతాంగాన్ని నిలువున ముంచిన కాంగ్రెస్

- కష్టాల కడగండ్లలలో రైతన్నలు
- ధాన్యం కొనుగోళ్లు జరగక ఇక్కట్లు
- హమాలీల కొరతతో కొత్త కష్టాలు
- రైతుల సమస్య పరిష్కారం కోసం
- రోడ్డు ఎక్కుతాం.. రేవంత్ ను నిలదీస్తాం

తెలంగాణ భవన్ ప్రెస్ మీట్ లో కెటిఆర్




కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . రైతులు కష్టాల కడగండ్లలో ఉన్నారని అయినా .. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు%ొ% ప్రస్తుతం తెలంగాణ రైతాంగం దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు లు స్తంభించిపోయాయని అన్నారు. తెలంగాణ భవన్ లో నేడు ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, వ్యవసాయరంగాన్ని పర్యవేక్షించే వ్యవస్థ లేదన్నారు. కామారెడ్డి లో రైతులు రోడ్లు ఎక్కరని తెలిపారు. హమాలీ లా కొరత ఉందన్నారు. ఎన్నికలు ముగిశాయి కాబట్టి ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు మీద దృష్టి పెట్టాలని సూచించారు. తరుగు లేకుండా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒక్క దగ్గర కాదు చాలా చోట్ల ఇదే పరిస్థితి అన్నారు. రైతులు ఆందోళనలో ధర్నాలు చేస్తున్నారని తెలిపారు.

%ఇరువై ఐదు,ముప్పై రోజులుగా ధాన్యం తీసుకు వచ్చిన కొనుగోలు చేయడం లేదన్నారు. తడిసిన దాన్యం,తరుగు లేకుండా ఎఫ్ సి ఐ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు.. క్వింటాల్ కి బోనస్.. రుణమాఫీ అయ్యేంత వరకు తాము రైతుల వెంట ఉంటామన్నారు. అవసరం అయితే రైతుల కోసం ధర్నాలు, దీక్షలు నిర్వహిస్తామని,..రోడ్ల మీదకు వస్తామని హెచ్చరించారు.

ఖమ్మం,వరంగల్,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ లలో గత 4 ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలిచిందన్నారు. ఆ జిల్లాల పట్టభద్రులు గెలిపిస్తారని నమ్ముతున్నామని తెలిపారు. విద్యావంతుడు, ఉత్సాహవంతుడు రాకేష్ రెడ్డి నీ కేసిఆర్ బరిలో నిలిపారన్నారు. ఓటర్లకు మా విజ్ఞప్తి.. కాంగ్రెస్ మోసపూరిత హామీలు విన్నారు.. ఐదు నెలల పాలన లో ఎలా దగ్గా చేశారో చూశారన్నారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అన్నారు ఏ మాట నిలబెట్టుకోలేదన్నారు. టెట్ కోసం గతంలో 4వందల ఫీజు ఉంటే.. ఐదు రెట్లు పెంచి రెండు వేలు చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు.. వసతుల కోసం నిబద్ధతతో పని చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఐదు నెలలు కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో చూశారన్నారు. నల్గొండలో ఒక్క మెడికల్ కళాశాల కూడా లేకుండే.. తీసుకువచ్చింది కేసిఆర్ అని గుర్తుచేశారు.

# 'నెహ్రూ' జంతువుల శ్మశానవాటిక!

- జూపారులో మరణ మృదంగం
- కిడ్నీవ్యాధులతో 60కి పైగా మృతి
- అవయవాలు చెడి తాబేలు మరణం
- తాజాగా రెండు కిడ్నీలు పాడై తెల్లపులి కన్నుమూత
- మీరాలం చెరువు నీరే కారణమన్న వైద్యులు

**హైదరాబాద్, మే 15**

హైదరాబాద్ నగరంలోని నెహ్రూ జూలాజికల్ పారులో అరుదైన జంతుజాలాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నిత్యం పిల్లల నుంచి పెద్దల దాకా లక్షలాది మంది సందర్శకులను అలరిస్తున్న జంతువుల వరుస మరణాలు అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్నది. కిడ్నీ వ్యాధులతోపాటు వివిధ అవయవాలు చెడి జూపార్కులోని పలు జంతువులు మృత్యువాత పడ్డాయి.
కిడ్నీవ్యాధులతోనే 60కి పైగా మరణించాయని జూపారు వెటర్నరీ వైద్యాధికారుల గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రతీనెలా ఏదో ఒక జంతువు కిడ్నీ వ్యాధి బారిన పడి చికిత్స పొందుతూ మరణిస్తున్నది. దీనంతటికీ జూపార్కులోకి వచ్చే మీరాలం చెరువు కలుషిత నీరే కారణమని వైద్యులు తేల్చారు. ఆ చెరువు నీరు తాగడం వల్లే తరచూ జూపారు జంతువుల కిడ్నీలు దెబ్బతింటున్నాయని పశువైద్యాధికారుల పరీక్షల్లో తేలింది.






అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరిన ఓటర్లకు పోలింగ్ రోజు చుక్కలు కనిపించాయి. షెడ్యూల్ ప్రకారం 20812 నాందేడ్ రైలు 12వ తేదీ రాత్రి 9.30కు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మర్నాడు ఉదయం 10.15 కల్లా విశాఖపట్నం చేరుకోవాల్సి ఉంది. నాందేడ్‌లో సాయంత్రం 4.30కు బయల్దేరే రైలు ఐదు గంటల్లో సికింద్రాబాద్ చేరుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఆ రోజు రైలు సాంకేతిక కారణాలతో సికింద్రాబాద్‌కు ఆలస్యంగా వచ్చింది. రాత్రి 9.30కు రావాల్సిన రైలు మర్నాడు ఉదయం 5.30కు స్టేషన్ నుంచి బయలు దేరింది.

# ఓటర్ల కోసం గ్రీన్ చానల్

## ఆటంకం లేకుండా విశాఖకు రైలు

- విజయవాడ నుంచి విశాఖకు నాన్‌స్టాప్ ట్రెయిన్
- చరిత్రలో ఇదే తొలిసారి అంటున్న అధికారులు
- నాందేడ్ నుంచి సికింద్రాబాద్‌కు తొమ్మిది గంటల ఆలస్యం
- వెయ్యి మందికి పైగానే విశాఖకు వెళ్లాల్సిన ఓటర్లు..
- రైలు ఆలస్యంతో ఓటింగ్‌కు వెళ్లలేమనే గుబులు
- సోషల్ మీడియా వేదికగా ఆవేదన షేర్ చేసుకున్న ప్రయాణికులు
- స్పందించిన ఎన్నికల సంఘం.. డివిజనల్ రైల్వే అధికారులు
- విజయవాడ నుంచి విశాఖకు గ్రీన్ చానల్‌తో రూట్ క్లియర్
- 13వ తేదీ సాయంత్రం 4. 55కి విశాఖకు చేరిన రైలు
- అప్పటికే రెడీగా బస్సులు, కార్లు, ఆటోలు..
- తరలివెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్న వెయ్యి మంది
- ఈసీ నిర్ణయం.. రైల్వే అధికారుల చర్యలకు కృతజ్ఞతలు

### విజయవాడ రాకుండానే..

ఈ రైలు విజయవాడ రాకుండానే ఔటర్ లోనే నేరుగా విశాఖ వెళ్లిపోయింది. రాయనపాడు తర్వాత రాజరాజేశ్వరిపేట క్రాసింగ్ మీదుగా ప్రయాణిస్తుంది. ఆ తర్వాత ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమ హేంద్రవరం, దువ్వాడల్లో మాత్రమే ఆగింది.రైల్వే పనుల వల్ల ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకున్నారు.ఆ రైలుకు క్రాసింగ్ లేకుండా నేరుగా ప్రయాణించే అవకాశం కల్పించారు. దీంతో సాయంత్రం 4.55 గంటలకు విశాఖపట్నం చేరింది. ముందస్తు సమచారంతో ఆర్టీసీ బస్సులు, కార్లు, ఆటోలు స్టేషన్ వద్ద దిగే ఓటర్ల కోసం సిద్దంగా ఉంచారు అధికారులు. దీంతో విశాఖలోని ప్రయాణికులు పోలింగ్ కేంద్రాలకువెళ్లేందుకు తగిన సమయంఉండటంతో తద్వారా పోలింగ్‌కు సమయం ఏర్పడింది. పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారు..రైలు ఆలస్యమైనా సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చడంలో ఓటర్లు ఎన్నికల సంఘానికి, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు చెప్పారు.

### సోషల్ మీడియాలో ఆవేదన..

ఓటు వేయాలనే ఉద్దేశంతో సికింద్రాబాద్ నుంచి బయల్దేరినా.. సోమవారం మధ్యాహ్నానికి ఖమ్మం సమీపంలోనే ఉండిపోయారు. దీంతో ప్రయాణికులు సోషల్ మీడియాను ఆశ్రయించారు. రైల్వే అధికారులు ముందస్తు సమాచా రం ఇచ్చి ఉంటే తాము ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసుకునే వారిమని సోషల్ మీడియాలో వీడియోలు పెట్టడంతో ఇది ఎన్నికల సంఘం దృష్టికి వచ్చింది. రైలు బాగా ఆలస్యంగా నడుస్తోందని, ఓటువేసే అవకాశం కోల్పోతామన్న వీడియో ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా దృష్టికిరావడంతో ఆయన స్పందించారు. విజయవాడ, విశాఖపట్నం డివి జనల్ రైల్వే మేనేజర్లతో మాట్లాడి రైలును సాయంత్రం ఆరుకంటే ముందే విశాఖ చేర్చాలని ఆదేశించారు.

### ఓటు వేసేందుకు వెళ్తున్న వెయ్యి మంది..

కాగా, నాందేడ్‌విశాఖపట్నం రైలులో విశాఖ వెళ్లి ఓటు వేయడానికి దాదాపు వెయ్యిమంది ప్రయాణికులు బయలుదేరారు. రైలు ప్రయాణంపై సికింద్రాబాద్‌లో కచ్చితమైన సమాచారం లేకపోవడంతో పోలింగ్ ముగిసేలోగా గమ్యానికి చేరుకుంటామని భావించారు. అయితే.. సికింద్రాబాద్‌లో రైలు బయలుదేరిన తర్వాత కూడా ప్రయాణంలో తీవ్రమైన జాప్యం జరిగింది. దీంతో ప్రయాణికులు విసిగిపోయారు.ముందస్తు సమాచారం లేకపోవడంతో తాము ఓటు వేసే హక్కు కోల్పోతామని ఆందోళన చెందారు.

### ఈసీ రెస్పాండ్.. రైల్వేకు సూచనలు

సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చూసి, వారికి ఓటు వేసే అవకాశం ఉండటంతో ఆలోపే రైలును విశాఖకు చేర్చాలని ఈసీ అధికారులు సూచించారు. దీంతో ఇద్దరు డీఆర్ఎంలు స్పందించి నాందేడ్‌విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ రైలు ఎక్కడా ఆగకుండా రూట్ క్లియర్ చేశారు. రైలు కోసం ఏకంగా గ్రీన్ చానల్ ఏర్పాటు చేశారు.

- బాలుడికి బాసటగా

# క్రౌడ్ ఫండింగ్

## స్పందించిన హృదయాలు

- 22 నెలల బాలుడికి అరుదైన వ్యాధి
- ఒక్కో ఇంజెక్షన్ ఖరీదు ₹17.50 కోట్లు
- నిరుపేద కుటుంబం.. సాయం చేయాలని అర్థింపు
- స్టార్ నుంచి సామాన్యుల వరకు ముందుకు వచ్చి సాయం
- నెల వ్యవధిలోనే క్రౌడ్ ఫండ్ రూపంలో సమకూరిన మొత్తం
- దిగ్విజయంగా చిన్నారికి అందిన ఇంజెక్షన్



చిన్నప్పటి నుంచి అరుదైన వ్యాధితో బాధపడుతున్న 22నెలల చిన్నారికి వైద్యులు జీవం పోశారు. నాలుగు నెలల నుంచి వెన్నెముక కండరాల క్షీణత టైప్‌వన్‌తో చిన్నారి హృదయాంశ్ బాధపడుతున్నారు. ఈ వ్యాధి నయం కావాలంటే రూ. 17.5 కోట్లు విలువైన జోల్జెన్స్మా ఇంజెక్షన్ ఇవ్వాల్సి వచ్చింది. అయితే బాలుడి తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో అంత మొత్తాన్ని భరించే స్థితిలో లేరు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన కొందరి సహాయంతో ఇంజెక్షన్ లభించడంతో అతని ప్రాణాలను కాపాడారు. ఈ క్రతువులో కూరగాయల అమ్మేవాళ్ల దగ్గర నుంచి దేశంలోని సూపర్ స్టార్ల వరకు అందరూ సహాయం చేశారు.

### ఖరీదైన ఇంజెక్షన్..

హృదయాంశ్ స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే వ్యాధితో బాధపడుతున్నాడు. ఆ వ్యాధి నయం కావాలంటే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇంజెక్షన్లలో ఒకటైన జన్యు ఆధారిత చికిత్సకు ఉపయోగించే జోల్జెన్స్మా ఇంజెక్షన్ కావాలి. 17.50 కోట్ల రూపాయల ఇంజెక్షన్ ఇది. ఈ విషయం విన్న వెంటనే ఎవరికైనా ధైర్యం కోల్పోవడం సాధారణం. కానీ హృదయాంశ్ విషయంలో ప్రజలు తమలోని మానవత్వాన్ని తట్టి లేపారు. దీంతో అనతికాలంలోనే ఇంత పెద్ద మొత్తం కూడా చిన్నదిగా కనిపించడం ప్రారంభించింది. క్రౌడ్ ఫండింగ్ ద్వారా అతనికి సహాయం చేయడానికి చిన్నా పెద్దా అందరూ ముందుకు వచ్చారు. క్రికెటర్లు దీపక్ చాహర్, సర్ఫరాజ్ కూడా హృదయాంశ్‌కు సహకరించారు. దీంతో దినసరి కూలీలు, పోలీసులు కూడా తమ వంతు సాయం అందించారు. మొదటిసారిగా క్రౌడ్ ఫండింగ్ ద్వారా రాజస్థాన్ పోలీసులకు ఇంత పెద్ద ఎత్తున సహాయం అందించారు. ఈ ఖరీదైన ఇంజెక్షన్ కోసం అందరూ సహాయం చేసి డబ్బు సమకూర్చారు.

### తప్పిన ప్రాణాపాయం

దీంతో జేకే లోన్ హాస్పిటల్‌లోని అరుదైన వ్యాధి విభాగం ఇన్‌ఛార్జ్ డాక్టర్ ప్రియాంషు మాథుర్, అత ని బృందం అమెరికా నుండి జోల్ జెనెస్మా ఇంజెక్షన్‌ను దిగుమతి చేసుకుని హృదయాంశ్‌కు అందిం చారు. ప్రస్తుతం ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత హృద యాంశ్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అబ్జర్వేషన్ లో ఉంచారు. అతనికి ఎటువంటి ప్రాణాపాయం లేదని చెప్పారు.. తమ కుమారుడిని రక్షించేందుకు సాయం చేసిన అందరికితల్లిదండ్రులుకృతజ్ఞతలు తెలిపారు.

# రేపు కొల్హాపూర్‌కు బాబు

- మహరాష్ట్రలో ఒక రోజు పర్యటన
- కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో పూజలు
- అనంతరం షిరిడీకి పయనం



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సతీ సమేతంగా రేపు మహారాష్ట్రలోని కొల్హాపూర్ వెళ్లనున్నారు. అక్కడి మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం షిర్డీ చేరుకుని సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుంటారు.

కాగా, ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే తిరుమల శ్రీవారి ఆలయాన్ని దర్శించుకున్న బాబు, ఆ తర్వాత మోదీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వారణాసి వెళ్లారు. అక్కడ నుంచి హైదరాబాద్ కు తిరిగివచ్చారు.

- ఓటేసి వస్తుంటే..

# దారికాచిన మృత్యువు!

## పల్నాడు జిల్లాలో ఘోరం

- బస్సును ఢీకొట్టిన టిప్పర్
- చెలరేగిన మంటలు..

**నిద్రలోనే ఆరుగురు సజీవదహనం**

- బస్సులో 42 మంది ప్రయాణికులు
- సొంతూరు నుంచి హైదరాబాద్ వస్తుండగా ఘటన
- మరణించిన వారంతా బాపట్ల జిల్లా వాసులే
- ప్రమాదంపై జగన్, చంద్రబాబు దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స



పల్నాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సొంత ఊరులో ఓటు వేసి హైదరాబాద్‌కు ప్రైవేటు బస్సులో వస్తుంటే మృత్యువు కాటేసింది. వారు ప్రయాణిస్తున్న బస్సు కొంతదూరం వెళ్లగానే టిప్పర్ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. వెనుక నుంచి వచ్చిన టిప్పర్.. బస్సును బలంగా ఢీ కొట్టింది. దీంతో మంటలు చెలరేగా ఐదుగురు సజీవ దహనమయ్యారు. చికిత్స కోసం తరలిస్తుండగా మరో వ్యక్తి చనిపోయాడు. ఈ ప్రమాదంలో ఇంకో 32 మంది గాయపడ్డారు.

### అసలేం జరిగింది?

మంగళవారం రాత్రి బాపట్ల జిల్లా నుంచి అరవింద ప్రైవేటు టావెల్స్‌కి చెందిన ఓ బస్సు 42 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. బస్సులో ఎక్కువమంది చినగంజాం, గొనసపూడి, నీలాయపాలెం ప్రాంతానికి చెందినవారు ఉన్నారు. వీరిలో చాలావరకు ఎన్నికల కోసం హైదరాబాద్ నుంచి సొంతూర్లకు వచ్చారు. ఓటు వేసి తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరారు. అర్ధరాత్రి ఒంటిగంటన్నర సమయంలో చిలకలూరిపేట సమీపంలోని ఈవూరి వారిపాలెం ప్రాంతంలో వారు ప్రయాణిస్తున్న బస్సును టిప్పర్ ఢీ కొట్టింది. వెంటనే బస్సుకు మంటలు అంటుకున్నాయి. నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకునే సరికి ఐదుగురు సజీవ దహనమయ్యారు. బస్సు డ్రైవర్‌తోపాటు నలుగురు ప్రయాణికులు కాలి బూడిదయ్యారు. మరో 20 మందికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆ ప్రాంతమంతా ప్రయాణికుల ఆర్తనాదాలతో విషాదంగా మారింది.

### మృతుల వివరాలు:

1. అంజి (35) డ్రైవర్, చీరాల, బాపట్ల జిల్లా.
2. ఉప్పుగుండూరు కాశీ (65), నీలాయి పాలెం గ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా.
3. ఉప్పుగుండూరు లక్ష్మి (55), నీలాయి పాలెం గ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా.
4. ముప్పరాజు ఖ్యాతి సాయిశ్రీ (8), నీలాయి పాలెం గ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా.
5. హరి సింగ్ (39) టిప్పర్ డ్రైవర్ ఉత్తరప్రదేశ్.
6. దావులూరి శ్రీనివాసరావు(53) s/o సుబ్బారావు గోనసపుడి గ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా

### బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: జగన్

బస్సు ప్రమాదంలో ఆరుగురు చనిపోయిన ఘటనపై ఏపీ సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### చంద్రబాబు దిగ్భ్రాంతి..

రోడ్డు ప్రమాదంపై టీడీపీ అధినేత చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సుటిప్పర్ ఢీ కొని చిన్నగంజాంకు చెందిన ఆరుగురు చనిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

### సహాయక చర్యల్లో స్థానికులు, పోలీసులు..

వెంటనే స్థానికులు, పోలీసులు, అంబులెన్స్,ఫైర్ ఇంజన్లకు సమాచారం ఇచ్చారు. బస్సులో చిక్కుకుపోయిన వారిని బయటకు తీశారు. 108 అంబులెన్స్ వాహనాల్లో చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈలోగా ఫైర్ ఇంజన్లు ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం మరో 32మందికి గాయాలు కావటంతో వారిని చిలకలూరిపేట పట్టణంలోని ప్రభుత్వ వైద్య శాలలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు.

# డబుల్ యాక్షన్ డోస్

బుధవారం హీరో రామ్ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తాజా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' టీజర్‌ను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ఓ ల్యాబ్ నేపథ్య సన్నివేశాలతో టీజర్ ఆసక్తికరంగా మొదలైంది. హీరో రామ్ ఓల్డ్ సిటీ శంకర్‌గా మాస్ పాత్రలో మెప్పించారు. హైదరాబాదీ యాసలో ఆయన చెప్పిన సంభాషణలు హైలైట్‌గా నిలిచాయి. దర్శకుడు పూరి జగన్నాథ్.. రామ్ పాత్రని పక్కా మాస్ ఎలిమెంట్స్‌తో ట్రెండీ స్టైలిష్‌గా ఆవిష్కరించారు.



బిగ్‌బుల్ పేరుతో ప్రతినాయకుడు సంజయ్‌దత్ పాత్రను పరిచయం చేశారు. చివరగా శివుడికి సంబంధించిన ఓ ఆధ్యాత్మిక అంశంతో టీజర్‌ను ముగించిన తీరు మెప్పించింది. మొదటి భాగం కంటే డబుల్ యాక్షన్, డబుల్ ఫన్‌తో ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని, రామ్ పాత్ర మరింత మాస్ అంశాలతో సాగుతుందని చిత్రబృందం పేర్కొంది. కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాయి కె నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, రచన–దర్శకత్వం: పూరి జగన్నాథ్.



# రెడ్ చెర్రీ

- కిల్లింగ్ లుక్స్‌తో తాప్సి

ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు, సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ తాప్సి. తక్కువ సమయంలోనే స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకుంది. తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేసింది. కానీ అదృష్టం కలిసి రాలేదు. ఈ అమ్మడి కెరీర్ ఆరంభంలో సక్సెస్ రేటు చాలా తక్కువ. దాంతో టాలీవుడ్ లో ముందు ముందు కష్టాలు తప్పవు అనే ఉద్దేశ్యంతో కోలీవుడ్ మరియు బాలీవుడ్ లో ప్రయత్నాలు చేసింది. లక్కీగా ఈ అమ్మడికి బాలీవుడ్ లో వరుసగా ఆఫర్లు వచ్చాయి... హిందీలో మొదట లేడీ ఓరియంటెడ్ మూవీస్ చేసిన ఈ అమ్మడు మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆ తర్వాత వరుసగా కమర్షియల్ సినిమాలు చేస్తూ వచ్చింది. గత ఏడాది షారుఖ్ ఖాన్ తో కలిసి డంకీ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. మొత్తానికి వరుసగా పెద్ద సినిమాల్లో నటిస్తోంది. మరో వైపు ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. ఈ అమ్మడి అందాల ఆరబోతకు నెటిజన్స్ ఫిదా అవుతూ ఉంటారు. ఈసారి రెడ్ డ్రెస్ లో అందాల విందు చేస్తూ చూపు తిప్పకోనివ్వడం లేదు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. రెడ్ డ్రెస్ లో కిల్లింగ్ లుక్స్ తో తాప్సి అందాల ఆరబోతకు ఎంతటి వారైనా కూడా ఫిదా అవ్వాల్సిందే. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్న ఈ అమ్మడికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.



## జాన్వీ కపూర్..

# అందాల రచ్చ

జాన్వీ కపూర్.. ఇండస్ట్రీలో అడుగుపెట్టి 6 యేళ్లు అవుతున్న ఇప్పటికీ కథానాయికగా సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ప్రస్తుతం తెలుగులో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లతో చేస్తోన్న సినిమాలతో ప్యాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకునే పనిలో పడింది.అతిలోకసుందరి శ్రీదేవి కూతురుగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది జాన్వీ కపూర్. ఆ తర్వాత తనకంటూ స్పెషల్ ఐడెండిటీ తెచ్చుకునే పనిలో పడింది. ప్రస్తుతం కెరీర్ పరంగా ఫుల్ స్పీడ్‌లో ఉంది. ఇండస్ట్రీకి వచ్చి ఆరేళ్లు అవుతున్న ఇప్పటికీ ఇండస్ట్రీని షేక్ చేసే సినిమాలేవి ఈ అమ్మడి ఖాతాలో లేవు.హిందీలో 'ధడక్' మూవీతో ఎంట్రీ ఇచ్చిన జాన్వీకపూర్.. ఆ తర్వాత 'గుంజన్ సక్సేనా' మూవీలో తొలి మహిళా ఫైటర్ పాత్రలో నటించింది. ఈ సినిమా థియేట్రికల్‌గా కాకుండా నేరుగా ఓటీటీ వేదికగా విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది.ఎన్టీఆర్‌తో చేస్తోన్న 'దేవర' సినిమాతో దక్షిణాది సినీ ఇండస్ట్రీలో పాగా వేయాలని చూస్తోంది. ఈ సినిమా ఈ ఇయర్ అక్టోబర్ 10న రిలీజ్ కాబోతుంది. ఈ సినిమా రెండు పార్టులుగా రాబోతుంది.అటు ఎన్టీఆర్ మూవీ తర్వాత రామ్ చరణ్, బుచ్చిబాబు సన మూవీలో యాక్ట్ చేస్తోంది. వరుసగా ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి యంగ్ హీరోలతో జోడి కట్టడంతో ఇక్కడ ఇండస్ట్రీపై ఫుల్ నజర్ పెట్టిందనే చెప్పాలి.తాజాగా జాన్వీ కపూర్ ప్రభాస్.. హను రాఘవపూడి సినిమాలో కథానాయిగా ఛాన్స్ కొట్టేసినట్టు వార్తలు వస్తున్నాయి. తాజాగా పొట్టిగౌను కనిపించి అభిమానులకు కనువిందు చేసింది.   ఇటీవల జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో అందాల జాన్వీ కపూర్ తరచుగా వివిధ రకాల అవుట్ ఫిట్స్ లో మెరుపులు మెరిపిస్తూ ఉంటుంది. తాజాగా జాన్వీ కపూర్ మైండ్ బ్లోయింగ్ అనిపించే విధంగా మెరుపులు మెరిపిస్తోంది. మత్తుగా ఇస్తున్న ఫోజులకు కుర్రాళ్లు చిత్తై పోతున్నారు. బ్యాక్ సొగసు చూపిస్తూ జాన్వీ ఇస్తున్న ఫోజులు యువతని విరహంతో ముంచేస్తున్నాయిఆరబోత మరింతగా పెంచేసింది.




# బికినీలో బ్యూటీ

స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 తో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ అనన్య పాండే. స్టార్ కిడ్ అయినా కూడా అనన్య పాండే ఇండస్ట్రీలో అడుగు పెట్టేందుకు, ఆ తర్వాత సక్సెస్ లు దక్కించుకునేందుకు చాలానే కష్టపడింది, ఇంకా కష్టపడుతూనే ఉంది. P స్టార్ కిడ్ అయినంత మాత్రాన ఈజీగా ఈ అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టిన తర్వాత ఈ అమ్మడికి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు ఏమీ రాలేదు. అందాల విందు ఫోటోలను షేర్ చేయడంతో పాటు నటనలో తనను తాను నిరూపించుకుంటూ ఈ అమ్మడు ఇండస్ట్రీలో కొనసాగుంది  సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు  వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం. సన్నని ఫిజిక్ తో ఈ అమ్మడు చేస్తున్న అందాల షోకి ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అని మరోసారి ఈ ఫోటోలతో నిరూపితం అయ్యింది. తన మొబైల్ లో షేర్ చేయకుండా మిస్ అయ్యి ఉన్న ఈ ఫోటోలను మీతో షేర్ చేసుకుంటున్నాను అంటూ అనన్య పాండే ఈ ఫోటోలను షేర్ చేసింది. బికినీలో ఈ లైగర్ బ్యూటీని చూస్తూ ఎంతటి వారికి అయినా గుండె జారి గల్లంతు అవ్వాల్సిందే అనడంలో సందేహం లేదు.



# తేజస్వికి ఆఫర్లు లేవంట

సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సమంత చెల్లెలు పాత్రలో నటించి సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన తేజస్వి మదివాడ ఆ తర్వాత పలు తెలుగు సినిమాల్లో నటించి మెప్పించింది. తెలుగు అమ్మాయిలకు టాలీవుడ్ లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రావు, అయినా కూడా ఇన్నాళ్లు ఈ అమ్మడు ఇండస్ట్రీలో కొనసాగుతూ వస్తుంది. ఆ సినిమా విడుదల తర్వాత హీరోయిన్ గా మరియు ఇతర పాత్రల్లో వరుసగా ఆఫర్లు వచ్చాయి వర్మ సినిమా ఐస్ క్రీమ్ ద్వారా ఈమె పాపులారిటీ మరింత పెరిగింది. హీరోయిన్ గా తేజస్వి మదివాడ పలు సినిమాల్లో నటించినప్పటికి అవి పరిమిత బడ్జెట్ సినిమాలు అవ్వడంతో పాటు అన్ని వర్గాల దృష్టిని ఆకర్షించడంలో విఫలం అయ్యాయి. దాంతో ఆఫర్ల కోసం ఈ అమ్మడు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సినిమాల్లో అప్పుడప్పుడు కనిపించినా కూడా సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంది. అలరించే ముద్దుగుమ్మ తేజస్వి మదివాడ ఫోటోలు మరోసారి నెట్టింట వైరల్ అయ్యాయి. ఈసారి తేజస్వి ఆరంజ్ కలర్ ఔట్ ఫిట్ ఫిట్ లో క్లీ వేజ్ షో తో మతి పోగొట్టింది. ఈ స్థాయి స్కిన్ షో చేసినా కూడా తేజస్వికి దక్కాల్సిన ఆఫర్లు, రావాల్సిన గుర్తింపు రాలేదు అంటూ కొందరు నెటిజన్స్ ఈ అమ్మడికి మద్దతుగా కామెంట్స్ చేస్తున్నారు.



# చుక్క పడాల్సిందే

సినిమాలు, టీవీ షోలతో పాపులరైన సనయ పితావల్లా అంతకుమించి ఎఫైర్లతో ఎక్కువగా హెడ్ లైన్స్ లోకొచ్చింది. ఇంతకుముందు 'గల్లీ బాయ్' ఫేమ్ నకుల్ రోషన్ సహదేవ్‌తో డేటింగ్ చేసిన ఈ బ్యూటీ 'వారియర్ హై' సహనటుడు అన్షుమాన్ మల్హోత్రా తో ఒకప్పుడు స్థిరమైన సంబంధంలో ఉందని మీడియాలో కథనాలొచ్చాయి. సనయ పితావల్లా ప్రస్తుతం కెరీర్ పై దృష్టి సారించింది. ఈ బ్యూటీ లైఫ్ స్టైల్ కి సంబంధించిన నిరంతర ఫోటోషూట్లు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతున్నాయి. తాజాగా సనయా పితావాలా పూల్ సైడ్ ట్రీట్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఓవైపు స్విమ్మింగ్ పూల్ లో చెలరేగుతున్న ఈ భామ మరోవైపు ఖరీదైన స్కాచ్ బాటిల్ పైనా మనసు పారేసుకుందని ఈ ఫోటో చెబుతోంది. పూల్ పరిసరాల్లో గట్టుపైనే తన కోసం వేచి చూస్తున్న బాటిల్ ని తథేకంగా చూస్తోంది సానయా. ఒక పెగ్ ని అలా గ్లాస్ లో వొంపి గట్టుపైనే సిప్ చేస్తూ రిలాక్స్ డ్ గా ఉన్న ఫోటో ఇప్పుడు అంతర్జాలంలో బ్రేకింగ్ గా మారింది. సానాయ పితావల్లా స్పీడ్.. స్విమ్మింగ్ డ్రెస్ లో స్పెషల్ ట్రీట్ ఇప్పుడు ఫ్యాన్స్ లో చర్చగా మారింది.

